దైవచింతనతో మానసిక ప్రశాంతత

● మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

ఆలయంలో పూజలు చేస్తున్న రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కల్వపల్లి రాముదాదా ఆలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవం రాముదాదా అని, ఆయన అనుగ్రహం అందరిపై ఉండాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రమావత్ తులసీరాం నాయక్, ఎస్‌కే బషీర్, బొడ్డుపల్లి కప్పు, వడ్త్యా బాలూనాయక్, శివ పాల్గొన్నారు.

బీసీ విదేశీ విద్యా నిధి పథకానికి నిధులు విడుదల చేయాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న లింగంగౌడ్

మిర్యాలగూడ, అక్టోబర్ 11 : మహాత్మా జ్యోతి బాపూలే బీసీ విదేశీ విద్యానిధి పథకానికి దసరా కానుకగా సీఎం రేవంత్‌రెడ్డి నిధులను విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మిర్యాలగూడలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలనుకునే మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరికి రూ.20లక్షలు ఇస్తుందని, ఆ నిధులు వస్తాయనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని, గత రెండు సీజన్ల నుంచి విద్యార్థుల దరఖాస్తులను స్వీకరిస్తున్నారే కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ సంవత్సరం జనవరి, ఆగస్టు మధ్యలో 5వేల మంది అభ్యర్థులు నుంచి దరఖాస్తులను స్వీకరించారని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ అనాధగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, రాంబాబు యాదవ్, నక్క సుధాకర్, దొనేటి శేఖర్ పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అబ్దుల్ కలీమ్

మిర్యాలగూడ, అక్టోబర్ 11: సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సమాచార హక్కు వికాస సమితి మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ కలీమ్ అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్, తాసీల్దార్, ఎంపీడీఓ, ఏఓ కార్యాలయాల్లో వినతిపత్రాలను అందజేసి మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 19 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎండీ సల్మాన్, బైరం కృష్ణ, పిన్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం

ఎస్జీటీ ఉద్యోగం సాధించిన పుష్పలతను సన్మానిస్తున్న సంతోష్ యాదవ్

మర్రిగూడ, అక్టోబర్ 11 : మండలంలోని యరగండ్లపల్లిలో డీఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగం సాధించిన బచ్చనగోని పుష్పలత, ఆవాంచల దర్శన్‌ను సామాజిక కార్యకర్త, బీఆర్ఎస్ యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్ శుక్రవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు తన వంతుగా సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీచర్లుగా ఎంపికైన వారికి మంత్రి అభినందనలు

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణవెల్లెంల, మాండ్ర గ్రామాలకు చెందిన సోమనబోయిన నరేశ్, మాండ్ర వేణు ఇటీవల డీఎస్సీలో టీచర్లుగా ఎంపిక కావడంతో వారిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ సర్పంచులు గోసుల భద్రాచలం, దామెర ఉదయ్ కుమార్, పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, సోమనబోయిన లక్ష్మణ్, గణేశ్ ఉన్నారు.

ఆర్థిక సాయం

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మన్యం శ్రీను ముదిరాజ్ గుండెపోటుతో అకాల మరణం చెందడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. వడ్డె భూపాల్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ రజితాశ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

నకిరేకల్, అక్టోబర్ 11 : నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌కు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
249/3RT, మొదటి అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత మరియు తనఖాదారు పేరు మరియు చిరునామా: శ్రీమతి నర్సింగోజు వీనజ, భర్త: అబ్బనపూరి నాగేంద్ర చారి, చిరునామా-1: ఇం.నెం. 278/3, సర్వే నెం. 75, వార్డ్ నెం. 7, బ్లాక్ నెం. 7, రోడ్ నెం. 1, చైతన్య నగర్, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 207, **చిరునామా-2:** ఇం.నెం. 1-55, చింతపల్లి, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 207, **సహ-దరఖాస్తుదారు మరియు తనఖాదారు: శ్రీ అబ్బనపూరి నాగేంద్ర చారి, తండ్రి: బిక్షయ్య అబ్బనపూరి, చిరునామా-1:** ఇం.నెం. 278/3, సర్వే నెం. 75, వార్డ్ నెం. 7, బ్లాక్ నెం. 7, రోడ్ నెం. 1, చైతన్య నగర్, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 207, **చిరునామా-2:** ఇం.నెం. 1-55, చింతపల్లి, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 207.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 30-09-2024 **నాటికి రూ. 37,39,274.92/-** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
శ్రీమతి నర్సింగోజు వీనజ, భర్త: అబ్బనపూరి నాగేంద్ర చారి మరియు **శ్రీ అబ్బనపూరి నాగేంద్ర చారి, తండ్రి: బిక్షయ్య అబ్బనపూరి**కి చెందిన, చైతన్య నగర్, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ మండలం మరియు మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 207 వద్దగల సర్వే నెం. 75, వార్డ్ నెం. 1, బ్లాక్ నెం. 7లో, 111 చ.గజాల విస్తీర్ణం, ఇం.నెం. 7-278/3తో కొత్తగా నిర్మించబడిన నివాస ఇల్లు యావత్తు, **సరిహద్దులు: తూర్పు:** మంగ నర్సింహ ఇల్లు, **పడమర:** 24' అ.వెడల్పు రోడ్, **ఉత్తరం:** ఏకుల రామలక్ష్మి ఇల్లు, **దక్షిణం:** మరిగంటి పద్మశ్రీ ఇల్లు. **రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3702/2019, తేది: 10-04-2019, ఎస్ఆర్ఓ మిర్యాలగూడ.**
సైట్ విస్తీర్ణం: 111 చ.గజాలు రోడ్ వెడల్పు ఏరియా: 8.30 చ.గజాలు.
నికర ప్లాట్ విస్తీర్ణం: 102.70 చ.గజాలు గూగుల్ కో-ఆర్డినేట్స్: 16.883678, 79.568184

రిజర్వు ధర: రూ.38,80,097/- బయానా: రూ.3,88,010/- బిడ్ పెంపుదల రూ.38,801/-
ఇ-వేలం తేది మరియు సమయం: 13-11-2024, ఉ॥ 12.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్- https://ebkray.in
బయానా దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం ప్రక్రియలో పాల్గొనుటకు ముందులోగా డిపాజిట్ చేయవలెను

మొబైల్ నెం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ID ఉపయోగించి **https://ebkray.in** లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://ebkray.in** యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ **ID support.ebkray@psballiance.com.** ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు బిడ్డర్లు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in**ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3RT, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు SR నగర్, హైదరాబాద్-500 038, తెలంగాణ, **మొబైల్ నెం. 9987321173.**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
తేది: 10-10-2024, ప్రదేశం: హైదరాబాద్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

మునుగోడు ప్రాంతాన్ని సరస్వతి నిలయంగా తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
● మునుగోడు మండలం కల్వకుంట్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, అక్టోబర్11 : మునుగోడు నియోజకవర్గ ప్రాంతాన్ని సరస్వతి నిలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని కల్వకుంట్లలో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర వర్గాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం దసరా నాటికి ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఈ విద్యా సంస్థలో 2,500 మందికిపైగా విద్యార్థులు చదువుకుంటారని అన్నారు. తర్వలోనే ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం, బ్రాహ్మణ వెల్లెంల, శివన్నగూడెం ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఒక ప్రాథమిక పాఠశాల ఉంటేనే గగనం అనే ఈ కుగ్రామానికి ఒక గొప్ప పాఠశాల వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఎడ్యుకేషన్ ఇక్కడ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జడ్పీసీఈఓ శ్రీనివాస్‌రావు, డీపీఓ మురళి, ఆర్ అండ్‌బీఎస్ఈ సత్యనారాయణ, చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తాసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ పూజ, ఎంఈఓ కత్తుల రవీందర్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, నారబోయిన రవి ముదిరాజ్, చౌటుప్పుల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నాయకులు జాజుల అంజయ్యగౌడ్, పోలగోని సత్యంగౌడ్, తాండూరి వెంకట్‌రెడ్డి, కర్నాటి స్వామియాదవ్, గుత్తా ఉమా ప్రేమచందర్‌రెడ్డి, వెదిరే మోహనరెడ్డి, చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, దోటి సుజాత వెంకటేశ్వర్లు, పాశం సురేందర్‌రెడ్డి, బుజ్జి, ఏవీ రెడ్డి, పబ్బు రాజు, నర్సిరెడ్డి, వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, వట్టికోటి శేఖర్, అనంత లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు.

మొల్కంపట్లలో డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాల పంపిణీ

లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణఅమిత్

వేములపల్లి, అక్టోబర్ 11: మండలంలోని మొల్కపట్నం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ నారాయణఅమిత్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిగా డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాల పంపిణీ మొల్కపట్నంలో జరుగుతుందన్నారు. నిర్మాణ సమయంలో ప్రభుత్వం రూ.5లక్షలు, ఆతర్వాత రూ.1.25లక్షలను మంజూరు చేసిందన్నారు. గ్రామంలో మొత్తం 20 గృహాలకు రూ.1,25,80,000తో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఎమ్మెల్యేలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని వారికి డిసెంబర్‌లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ మహమ్మద్ సాదత్, డీటీ కోటేశ్వరి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనీశశిధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెమడాల పరశురాములు, నాయకులు మాలి కాంతారెడ్డి, కృష్ణయ్య, రావు ఎల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, ఆర్ఐ స్పందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని అసౌకర్యాలతో ఉన్న డబుల్‌బెడ్రూం ఇండ్లపై పలువురు గ్రామస్తులు నిలదీశారు. గత ప్రభుత్వం నిర్మించిన గృహాలను పంపిణీ చేస్తున్నారే తప్ప కొత్తగా ఇల్లు ఇవ్వడం లేదన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లకు మంచినీటి వసతి లేదని, పారిశుద్ధం లోపించిందని తెలిపారు. గ్రామంలో ఇల్లు లేని వారు ఎంతో మంది ఉన్నారని, వారికి కూడా ఇండ్లు నిర్మించాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

హాలియా : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన హాలియా పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చెరుపల్లి యాదగిరిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

నిడమనూరు : మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు పోతెపాక సైదులు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పరామర్శించారు. సైదులు మాతృమూర్తి పోతెపాక మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటి సత్యపాల్, కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీశ్‌రెడ్డి, నాయకులు రవినాయక్, మెరుగు రామలింగయ్య, గుండెబోయిన రాంబాబు, అంబటి యాదగిరి, రాపర్తి సత్యనారాయణ, సురభి రాంబాబు, నడ్డి బాలరాజు యాదవ్, బొమ్మిశెట్టి ఆంజనేయులు, రెడ్డిపల్లి జానకి రాములు, లింగాల నగేశ్, రమేశ్, మస్తాన్, శ్రీనివాసచారి తదితరులున్నారు.

భక్తులకు మహా అన్నదానం

త్రిపురారం, అక్టోబర్ 11 : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద శుక్రవారం సోమనబోయిన సందీప్‌హారిక దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డితోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేకాడుతున్న నలుగురు అరెస్ట్

త్రిపురారం, అక్టోబర్ 11 : మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ఆరుగురు పారిపోయారని ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని బాబుసాయిపేటకు వెళ్లే దారిలో ఉన్న శ్రీనివాస మోడ్రన్ రైస్ మిల్లు ఆవరణలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారంతో శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, సిబ్బందితో అక్కడికి వెళ్లారు. పోలీసులను చూసిన ఆరుగురు పరారీ కాగా నామ వీరయ్య, శివనేని నాగయ్య, మాతంగి నరేశ్, పడిశల శ్రీనును అదుపులోకి తీసుకున్నారు.

బంగారు ఆభరణాలు చోరీ

నిడమనూరు, అక్టోబర్ 11 : ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను అపహరించిన సంఘటన మండల కేంద్రం సమీపంలోని నర్సింహులగూడెంలో జరిగింది. గ్రామానికి చెందిన కుంభం ధనలక్ష్మి ఇంటి తలుపులు దగ్గరకు వేసి తాళం వేయకుండా పక్కనే ఉన్న రామాలయం వద్ద బతుకమ్మ ఆడేందుకు వెళ్లింది. అరగంట తర్వాత ఆమె చిన్నల్లుడు పాశం రేవంత్ రెడ్డి వెళ్లి ఇంటికి తాళం వేశాడు. బతుకమ్మ వేడుక ముగిసిన అనంతరం వారు గురువారం రాత్రి 10 గంటల తర్వాత ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ధనలక్ష్మి బీరువా తెరిచి చూడగా అందులో ఉన్న 3.5 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. అనుమానం వచ్చి చూడగా అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. హాలియా సీఐ.జనార్దన్ గౌడ్, ఎస్.ఐ.గోపాల్‌రావు ఘటనా స్థలాన్ని సందర్శించి క్లూస్ టీమ్‌తో ఆధారాలను సేకరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నిడమనూరు ఎస్ఐ జె. గోపాల్ రావు తెలిపారు.

కొండ్రపోల్ శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్11 : దామరచర్ల మండలం కొండ్రపోల్ -మిర్యాలగూడ రైల్వే స్టేషన్ మధ్య 114/09-10 కిలో మీటర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని శుక్రవారం రైల్వే పోలీసులు కనుగొన్నారు. రైల్వే కానిస్టేబుల్ జె.కృష్ణారావు వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలిపి తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి వయసు 60 సంవత్సరాలు ఉంటాయని, తెల్లని ఫుల్ షర్ట్, తెల్ల లుంగి, ధరించి ఉన్నాడు. వివరాలకు 9849222169 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రాంతీయ దవాఖానకు తరలించి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి : బాపూజీనగర్‌లో హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండలంలోని కొల్‌ముంతల్ పహాడ్ గ్రామంలోని బాపూజీ నగర్ కాలనీలో శుక్రవారం ఆయన హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. అనంతరం హెచ్‌పీ పెట్రోల్ బంక్‌ను ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో లోవోల్టేజ్ సమస్య లేకుండా చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు దూదిపాల వేణుధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుల్జా భవాని ఆలయంలో పూజలు

చందంపేట(నేరెడుగొమ్ము) : తుల్జా భవాని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ఆకాంక్షించారు. నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్‌లో తుల్జా భవాని ఆలయాన్ని శుక్రవారం దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. పూజారి జీవన్ భగత్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, యుగంధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, ముక్కమల వెంకటయ్య పాల్గొన్నారు.

ఆటలతో మానసిక ప్రశాంతత

నల్లగొండ రూరల్, అక్టోబర్ 11 : ఆటలతో మానసిక ప్రశాంతతతోపాటు దేహ దారుఢ్యం పెంపొందుతుందని పద్మ ఆస్పత్రి ఎండీ రావుల రాజేందర్ అన్నారు. టెన్నికాయిట్ క్రీడాకారుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని ఎన్జీ కళాశాలలో నిర్వహించిన పోటీల ముగింపులో ఆయన పాల్గొని బహుమతులు అందజేశారు. రెండు రోజులుగా టెన్నికాయిట్ డబుల్స్, సింగిల్స్ పోటీలు నిర్వహించారు. డబుల్స్‌లో మొదటి బహుమతి టి.సోమయ్య, కె.కరుణాకర్.. రెండో బహుమతి ఎస్.నాగిరెడ్డి, దర్శనం వెంకటయ్య గెలుపొందారు. కార్యక్రమంలో జిట్టా రాములు మారయ్య, నరసింహ, ఏడుకొండల్, వెంకన్న, పీడీ శంభులింగం, టి.వెంకట్, నాగరాజు, క్రీడాకారులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, అశోక్, రాజేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బహుమతులతో విజేతలు

మహిళలకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 11 : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 20 మంది నిరుపేద మహిళలకు దసరా పండుగను పురస్కరించుకొని ఎంజేఎఫ్ లయన్ చైర్మన్ ఆమంచి రాజలింగం రూ.20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. లయన్ సతీశ్, రామకృష్ణ, కోటేశ్వర్, రాజు మురళి పాల్గొన్నారు.

ముగిసిన ప్రీమియర్ లీగ్ పోటీలు

బహుమతులు అందుకుంటున్న విజేతలు

చిట్యాల, అక్టోబర్ 11 : మండలంలోని వట్టిమర్తిలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ సీజన్-2 పోటీలు శుక్రవారం ముగిశాయి. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో విజేతలకు పూర్వ ఉపాధ్యాయుడు కె.రాఫెల్, మాజీ సర్పంచులు బుర్రి రవీందర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. నర్రా కిశోర్‌రెడ్డి, బూరుగు సైదులు , అంతటి మహేశ్, జాల సత్యనారాయణ, మేడి హరికృష్ణ పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతిలో రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

● మాజీ ఎంపీ, బడుగుల, మాజీ ఎమ్మెల్యే భగత్

నిడమనూరు : వేంపాడు వద్ద రామ్మూర్తి యాదవ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తదితరులు

త్రిపురారం : రామ్మూర్తి యాదవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బడుగుల లింగయ్యయాదవ్

నిడమనూరు, అక్టోబర్ 11 : బడుగుల అభ్యున్నతికి దివంగత మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి యాదవ్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. రామ్మూర్తి యాదవ్ వర్ధంతి సందర్భంగా వేంపాడు స్టేజీ వద్ద గల ఆయన విగ్రహానికి శుక్రవారం వారు వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి చలకుర్తి నియోజకవర్గంలో పెత్తందారీ వ్యవస్థపై బడుగు వర్గాల ప్రతినిధిగా రామ్మూర్తి యాదవ్ చేసిన ఉద్యమాలు స్ఫూర్తిదాయకమన్నారు. వరద కాల్వ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. రామ్మూర్తియాదవ్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటి సత్యపాల్, కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవినాయక్, నాయకులు బొల్లం రవియాదవ్, పిడిగం నాగయ్య, మెరుగు రామలింగయ్య, వెంకటాచారి, పిల్లి రమేశ్, జంగిలి శ్రీను, నడ్డి బాలరాజు, సురభి రాంబాబు, రెడ్డిపల్లి జానకిరాములు, ఆదిమల్ల భాస్కర్, మధు, నాగరాజు, శివ పాల్గొన్నారు.

పెద్దదేవులపల్లిలో..
త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లిలో దివంగత రామ్మూర్తి యాదవ్ నివాసంలో ఆయన వర్ధంతి సందర్భంగామాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ నివాళులర్పించారు. ఆయన వెంట రామ్మూర్తియాదవ్ కుటుంబసభ్యులు కట్టెబోయిన గురవయ్యయాదవ్, గుండెబోయిన కోటేశ్ యాదవ్, గుండెబోయిన నగేశ్‌యాదవ్‌తో పాటు కూతుళ్లు, కోడల్లు, మనవరాళ్లు, మనవళ్లు ఉన్నారు.

రాంమూర్తి యాదవ్ ఆశయ సాధనకు కృషి
హాలియా : పేద, వెనుకబడిన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రాంమూర్తి యాదవ్ పని చేశారని, ఆయన ఆశయ సాధనకు బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. రాంమూర్తి యాదవ్ వర్ధంతి సందర్భంగా నిడమనూరులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన హాలియాలో మీడియాతో మాట్లాడుతూ నాటి చలకూర్తి నియోజకవర్గంలో రాంమూర్తి యాదవ్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిందన్నారు. మాజీ మంత్రి జానారెడ్డిని ఓడించిన మొదటి ఘనత గుండెబోయిన రాంమూర్తి యాదవ్‌కే దక్కుతుందని తెలిపారు. ఆయన వెంట బీసీ ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకులు సర్నాల వెంకన్న, కొంపల్లి శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేశ్ యాదవ్, మిర్యాలగూడెం యాదవ ఉద్యోగ సంఘ నాయకులు గుడిపాటి కోటయ్య, గుడిపాటి వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

కనక దుర్గమ్మకు బంగారు వడ్డాణం బహూకరణ

అమ్మవారికి బంగారు వడ్డాణాన్ని అందజేస్తున్న వెంకటేశ్వర్లు, అనురాధ దంపతులు

చిట్యాల, అక్టోబర్ 11 : చిట్యాలలోని కనకదుర్గమ్మ అమ్మవారికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వనపర్తి వెంకటేశ్వర్లు, అనురాధ దంపతులు రూ. 5 లక్షల విలువ చేసే బంగారు వడ్డాణాన్ని బహూకరించారు. శుక్రవారం వారి ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా వడ్డాణాన్ని దేవాలయం వద్దకు తీసుకెళ్లిన తర్వాత దౌలతాబాదు వాసుదేవశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరటుపల్లి హన్మంతు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, శివాలయం చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు, పందిరి శ్రీనివాసులు, శీలా సత్యనారాయణ, బాదం భిక్షపతి, ఉప్పల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు మహా కలశ పూజ

కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న భవాని స్వాములు

త్రిపురారం, అక్టోబర్ 11 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న దుర్గామాతకు మహా కలశ పూజ నిర్వహించారు. 11 సంవత్సరాలుగా దుర్గామాతను ఏర్పాటు చేసి నిత్య పూజలు అందిస్తున్నామని భవాని స్వాములు తెలిపారు. కుంకుమార్చన, కలశ పూజ ప్రధానమైనవని, ప్రతి సంవత్సరం 50 మందికి పైగా భవాని మాలను ధరించి దేవి నవరాత్రి ఉత్సవాలు నియమ నిష్టలతో జరుపుతామని భవాని స్వాములు పేర్కొన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజ


మాటూరు సబ్ స్టేషన్‌లో పూజలు చేస్తున్న ఏఈ రవీందర్‌రెడ్డి

త్రిపురారం, అక్టోబర్ 11 : మండలంలోని అన్ని సబ్ స్టేషన్లలో ఏఈ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. త్రిపురారం, కామారెడ్డిగూడెం, పెద్దదేవులపల్లి, మాటూరు, నీలాయగూడెం గ్రామాల్లో ఉన్న 120 కేవీ సబ్ స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించామని ఏఈ తెలిపారు. కార్యక్రమాల్లో సబ్ ఇంజినీర్ పవన్‌కుమార్, లైన్‌మెన్లు మోతీలాల్, నరసింహారావు, మురళి, వాషింగ్టన్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ జూనియర్ లైన్‌మెన్లు మధు, స్వామి, నాగయ్య, సైదులు, షరీఫ్, నాగరాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059